## కాళేశ్వరం మోటార్లు ఆన్ చేసి రిజర్వాయర్లు నింపాలి

**నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్‌రావు లేఖ**

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:** కాళేశ్వరం మోటార్లు ఆన్‌చేసి రిజర్వాయర్లు నింపాలంటూ రాష్ట్ర నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డికి మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్‌రావు బుధవారం లేఖ రాశారు. రిజర్వాయర్‌లలో నీటిని నింపకపోవడంవల్ల పంటల సాగుకు రైతులు ఆందోళనలలో ఉన్నారని తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్టు పరిధిలోని రిజర్వాయర్లు మిడ్‌మానేరు, అన్నపూర్ణ, రంగనాయకసాగర్, మల్లన్నసాగర్, కొండ పోచమ్మ సాగర్, బస్వాపూర్ రిజర్వాయర్‌లను నింపి 5 లక్షల ఎకరాల ఆయకట్టుకు కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా ప్యాకేజ్-6 వద్ద గల మోటార్లను ఆన్‌చేసి నీటి పంపింగ్ చేయాలని కోరారు. వానాకాలం పంట సాగునీరుకోసం రైతులు ఎదురు చూస్తున్నారని తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్టు అంతర్భాగంలోని అన్ని రిజర్వాయర్‌లను నింపి తద్వారా వాటి అనుసంధానంగా నిర్మించిన కాలువలు, చెరువులు, చెక్‌డ్యాంలు నింపి రైతుల్లో నెలకొన్న ఆందోళనను తొలగించాలన్నారు. రైతు ప్రయోజనాల దృష్ట్యా రాజకీయలకు అతీతంగా వెంటనే నీటి పంపింగ్ ప్రారంభించేలా చర్యలు చేపట్టాలన్నారు.

మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట
వార్త

## సాగు చట్టాలపై అవగాహన ఉండాలి

**రైతు సంక్షేమ కమిషన్ సభ్యుడు సునీల్**

**చిన్నశంకరంపేట, ఆగస్టు 13,ప్రభాతవార్త:** సాగు చట్టాలపై రైతులు అవ గాహన కల్గి ఉండాలని రైతు సంక్షేమ కమిషన్ సభ్యుడు భూమి సునీల్ తెలిపారు. బుధవారం చిన్నశంకరంపేట పట్టణంలోని రైతు వేదిక భవనంలో రైతులతో మాట్లాడారు. సాగురంగంలో చట్టాల పాత్ర పెరుగుతూ వస్తున్నందున రైతులు చట్టాలను వినియోగించుకోవాలన్నారు. భూ భారతి ద్వారా రైతులకు కలిగే ప్రయోజనాలను వివరించారు. రైతుల కోసం 174 చట్టాలున్నాయన్నారు. ప్రతి చట్టంపై అవగాహన కల్గిఉంటే దళారుల చేతిలో మోసపోకుండా ఉంటారన్నారు. స్వాధీనంలో భూమి చేతిలో పట్టాదారు పాస్ పుస్తకం, భూ భారతిలో పేరు ఉంటేనే భూమికి భద్రత ఉంటుందన్నారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయంలో దస్తావేజులను పరిశీలించారు. కార్యాయలంలో రైతులకు అన్ని సౌకర్యాలు కల్పించాలని తహసీల్దార్ మాలతికి సూచించారు. కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి లక్ష్మీ ప్రవిణ్, వెంకట ప్రసాద్, రాజేందర్‌రెడ్డి, అభిలాష్, జీవన్, మల్లేష్, ప్రవిణ్, సందీప్‌లు ఉన్నారు.



మున్యానాయక్ తండా రోడ్డును పరిశీలిస్తున్న సబ్ కలెక్టర్ ఉమాభారతి

## అధికారులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**-నారాయణఖేడ్ సబ్ కలెక్టర్ ఉమాభారతి**

**నాగల్‌గిద్ద, ఆగస్టు 13, ప్రభాతవార్త:** రానున్న మూడు నాలుగు రోజులు భారీ వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయని వాతావరణ శాఖ హెచ్చరించినందుకు అధికారులు అప్రమత్తంగా ఉండాలని, జనాలు జాగ్రత్తగా ఉండాలని నారాయణఖేడ్ సబ్ కలెక్టర్ ఉమాభారతి సూచించారు. బుధవారం మండల పరిధిలోని చిన్న చిన్న చెరువులను పరిశీలించడంతోపాటు మున్యానాయక్ తండాకు వెళ్లే రోడ్డు దుస్థితిని పరిశీలించారు. రోడ్డు నిర్మాణానికి ఉన్నతాధికారులకు నివేదిక అందచేస్తామని ప్రజలకు భరోసా కల్పించారు. కార్యక్రమంలో తహసీల్దార్ శివకృష్ణ, ఎంపిడిఓ మహేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి

**సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రావీణ్య**

**సంగారెడ్డి మున్సిపాలిటీ ఆగస్టు 13 ప్రభాతవార్త:**



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

జిల్లాలో సిఎస్ఆర్ నిధులతో చేపట్టిన అభివృద్ధి పనులు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన కలెక్టరేట్ లో సిఎస్ఆర్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. జిల్లాలోని అన్ని పరిశ్రమల నుండి సిఎస్ఆర్ నిధులు సేకరించాలని, జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ ను కలెక్టర్ ఆదేశించారు.గత మూడు సంవత్సరాలుగా జిల్లాలో ఉన్న అన్ని పరిశ్రమలు సిఎస్ఆర్ నిధులు ఎంత మేరకు ఖర్చు చేశాయి అన్న వివరాలు అందజేయాలని పరిశ్రమల శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఇంకా సిఎస్ఆర్ నిధులు ఎన్ని నిధులు మిగిలి ఉన్నాయో సేకరించి, విద్య, వైద్య ఆరోగ్య వంటి అవసరమైన విభాగాలకు కేటాయించేందుకు జిల్లా పరిశ్రమల కేంద్రం మేనేజర్, సిఎస్ఆర్ క్లస్టర్ అధికారులు చర్యలు చేపట్టాలని సూచించారు.సి ఎస్ ఆర్ నిధులతో జరుగుతున్న పనులు, ఇంకా ప్రారంభం కాని పనుల వివరాలను, సిఎస్ఆర్ నిధులు వినియోగిస్తున్న శాఖల నుంచి సేకరించేందుకు జిల్లా ప్రణాళిక అధికారికి ఆదేశాలు ఇచ్చారు.సిఎస్ఆర్ నిధులతో పనులు చేపట్టే అర్హత కలిగిన కంపెనీల వివరాలు, 2025=26 ఆర్థిక సంవత్సరానికి అందుబాటులో ఉండే సిఎస్ఆర్ నిధుల వివరాలు సేకరించాలని సిఎస్ఆర్ కమిటీ సభ్యులకు ఆదేశించారు.అలాగే, జిల్లాలో అవసరమున్న పనులను గుర్తించి, వాటి వివరాలను సిఎస్ఆర్ కమిటీకి నివేదిక రూపంలో సమర్పించాలన్నారు. తదుపరి సమావేశానికి సిఎస్ఆర్ నిధులకు సంబంధించిన సమగ్రంగా వివరాలను సిద్ధం చేయాలని కలెక్టర్ అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ చంద్రశేఖర్,జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ తుల్జా నాయక్, సిపిఓ బాలశౌరి, డిఈఓ వెంకటేశ్వర్లు, డిఐఈఓ గోవిందరావు, డిఎంహెచ్ఓ, నాగ నిర్మల, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## పోడు భూముల రైతులకు అండగా బిఆర్ఎస్

**వంటేరు ప్రతాప్‌రెడ్డి**

**గజ్వేల్, ఆగస్టు 13 (ప్రభాతవార్త):** మా భూమి మాకు కావాలని సిర్పూర్ నియోజకవర్గంలోని చింతలమానెపల్లి మండలం దిందా గ్రామ ప్రజలు వారి గ్రామం నుండి హైదరాబాద్ వరకు 400 కిలోమీటర్లు పాదయాత్ర చేస్తున్నారు. ఈ క్రమంలో ములుగు మండలం వంటి మామిడి గ్రామానికి చేరుకోగానే విషయం తెలుసుకున్న ఎఫ్‌డిసి మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి పాదయాత్రకు సంఘీభావం తెలిపి మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వంలో పోడు భూములకు పట్టాలు ఇచ్చారని, నేడు పోడు భూములను సాగు చేస్తున్న రైతులను ఇబ్బందులకు గురిచేయడం సరైందికాదన్నారు. ఎన్నో ఏళ్ల నాటి తాతల ముత్తాతల కాలం నుండి పోడు భూములను రైతులు సాగు చేసుకుంటుంటే కాంగ్రెస్ ప్రభుత్వం విధివిధానాల వల్ల, దుర్మార్గపు పాలన, అధికార బలంతో రైతులను పోడు భూముల్లో సాగు చేయనివ్వకుండా జెసిబిలు పెట్టి గ్రామంలో ఉండే పేద రైతులను తరిమికొట్టే ప్రయత్నం ఫారెస్ట్ అధికారులు చేయడం సిగ్గుచేటన్నారు. స్థానికంగా ఉన్న బిజెపి ఎమ్మెల్యే చూసీచూడనట్లు వ్యవహరించడం మంచిది కాదన్నారు. ప్రస్తుతం పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క పోడుభూముల సమస్యలను పట్టించుకొని వారికి వెంటనే పట్టాలు అందించాలని డిమాండ్ చేశారు. గతంలో పోడు భూములకు పట్టాలు ఇస్తామని చెప్పి మాట తప్పిన సీతక్క ఎక్కడ ఉన్నారని ప్రశ్నించారు. సిర్పూర్ కాగజ్‌నగర్ నియోజకవర్గం నుండి మా భూమి మాకు కావాలని పాదయాత్ర చేయడం బాధాకరమన్నారు. గత కెసిఆర్ ప్రభుత్వంలో ఎస్టీలకు పోడు భూములను దున్నుకునే విధంగా హక్కులు కల్పిస్తూ లక్షల ఎకరాలకు పోడు భూములకు పట్టాలు ఇచ్చి ఎస్టీల అభ్యున్నతికి పాటుపడినట్లు తెలిపారు. పాదయాత్రగా వస్తున్న ఈ పోడు రైతులకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పందించి పోడు పట్టాల హక్కులను కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతులు మనోహర్ పటేల్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.




పోడు రైతులతో మాట్లాడుతున్న వంటేరు ప్రతాప్‌రెడ్డి

## భారీ వర్షాలు... ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

* సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రావీణ్య
* 08455276155 కంట్రోల్‌రూం నంబర్
* ఎస్పితో కలిసి నారింజ ప్రాజెక్టును పరిశీలించిన కలెక్టర్ ప్రావీణ్య, ఎస్పి పరితోష్



నారింజ ప్రాజెక్టును ఎస్పితో కలిసి పరిశీలిస్తున్న కలెక్టర్ ప్రావీణ్య

**జహీరాబాద్, ఆగస్టు 13, ప్రభాతవార్త:** జిల్లాలో మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలతో వాగులు, వంకలు పొంగుతున్నాయని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సంగారెడ్డి జిల్లా కలెక్టర్ పి.ప్రావిణ్య సూచించారు. బుధవారం జిల్లా కలెక్టర్ ఎస్పి పరితోష్‌పంకజ్‌తో కలిసి జహీరాబాద్ నుంచి బూచినెల్లి గ్రామానికి వెళ్లేమార్గంలో ఉన్న వంతెనను, కొత్తూర్ (బి) శివారులోని నారింజ ప్రాజెక్టులను పరిశీలించారు. నీటి పారుదల శాఖ అధికారులు నారింజ వాగు పరివాహక ప్రాంత వివరాలను మ్యాప్ ద్వారా కలెక్టర్‌కు వివరించారు. భారీగా వర్షాలు కురుస్తున్న తరుణంలో, ఈదురు గాలులు వీస్తున్న సమయాల్లో ప్రజలు జాగ్రత్తలు పాటించాలన్నారు. వాగులు, వంకలు, చెరువులను సరదాగా వీక్షించేందుకు ప్రజలు అటువైపు వెళ్లవద్దని చెప్పారు. అత్యవసరమైతేనే ప్రయాణాలు చేయాలని సూచించారు. అధికారులు ప్రజలు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. అత్యవసరమైతే కలెక్టరేట్‌లోని కంట్రోల్ రూం 08455-276155కు సమాచారం అందించాలన్నారు.

**అంగన్‌వాడీ కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్...**

బూచ్‌నెల్లిలోని అంగన్‌వాడి కేంద్రాన్ని కలెక్టర్ ప్రావీణ్య పరిశీలించారు. గ్రామంలో గర్భిణీలను గుర్తించి వర్షాలతో సతమతం కాకుండా ముందుగానే ఆసుపత్రులకు తరలించాలని ఆరోగ్య సిబ్బందికి సూచించారు. కలెక్టర్ వెంట జహీరాబాద్ ఆర్‌డిఓ రాంరెడ్డి, తహసీల్దార్ దశరథ్, నీటి పారుదల, రెవెన్యూ, పంచాయతీరాజ్ అధికారులు ఉన్నారు.

## వంతెనల వద్ద నీటిమట్టాలు మానిటర్ చేయాలి

**సిద్దిపేట జిల్లా కలెక్టర్ హైమావతి**



చిన్నకోడూరులో మత్తడి దూకుతున్న బ్రహ్మన్ల చెరువును పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ హైమావతి

**చిన్నకోడూరు/చేర్యాల, ఆగస్టు 13, ప్రభాతవార్త:** సిద్దిపేట జిల్లా కలెక్టర్ కె.హైమావతి బుధవారం చిన్నకోడూరుతో పాటు చర్లఅంకిరెడ్డిపల్లి, చేర్యాలలో విస్తృతం పర్యటించి ఆకస్మిక తనిఖీలు నిర్వహించడంతోపాటు మత్తడి దూకుతున్న చెరువులను పరిశీలించారు. చిన్నకోడూరు మండలంలో మంగళవారం రాత్రి కురిసిన వర్షాలతో రోడ్లపై నీరు చేరిన పలు ప్రాంతాలను కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. చిన్నకోడూరులో బ్రహ్మన్ల చెరువు మత్తడి దూకుతూ నీటి లెవెల్ వంతెనపై నుంచి వస్తున్నందున జాగ్రత్తలు తీసుకోవాలని తహసీల్దార్ సలీం మియాను ఆదేశించారు. నీటి ఉధృతిపెరిగితే రాకపోకలు నిలిపివేయాలని ఆదేశించారు.చిన్నకోడూరు వద్దగల రైల్వే బ్రిడ్జి కింద అండర్ పాస్‌లో పూర్తిగా నీట మునిగిన ప్రాంతాన్ని కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. నీరు పూర్తిగా వెళ్లేవరకు రాకపోకలు నిలిపివేయాలని అధికారులకు సూచించారు. బ్రిడ్జి పక్కన తాత్కాలికంగా బీటీ రోడ్డు వేయాలని రైల్వే అధికారులను ఆదేశించారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు. మండలంలోని చౌడారం, మేడిపల్లి గ్రామాలలో పురాతన వంతెనలను కలెక్టర్ పరిశీలించారు. రాబోయే రెండు రోజుల్లో అతి భారీ వర్షాలు కురుస్తాయని వంతెనల వద్ద నీటిమట్టం స్థాయిలను తరచూ మానిటర్ చేయాలన్నారు. అధిక వర్షాలు కురిసినప్పుడు శనిగరం రిజర్వాయర్ పూర్తిగా నిండి మండలంలోని చెర్లఅంకిరెడ్డిపల్లి గ్రామంలో శనిగరం రిజర్వాయర్ బ్యాక్ వాటర్ వచ్చే ప్రాంతాన్ని ఆమె క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ ప్రాంతంలో ప్రతి ఏటా ముంపునకు గురవుతున్నందున తప్పనిసరిగా శాశ్వత పరిష్కారం తీసుకుంటామని కలెక్టర్ హామీ ఇచ్చారు. కలెక్టర్ వెంట తహశీల్దార్ సలీం మియా, ఆర్ఐ మల్లికార్జున్, ఇరిగేషన్ అధికారులు ఉన్నారు.

**చేర్యాలలో...**

చేర్యాల మండలం ముస్తాల గ్రామంలోగల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ కె.హైమావతి బుధవారం ఆకస్మికంగా పరిశీలించారు. హాజరు పట్టికను పరిశీలించి లీవ్‌లెటర్ చెక్‌చేశారు. రోగులకు అందుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు. సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ సూచించారు. మెరుగైన వైద్యసేవలు అందించాలన్నారు. చేర్యాల మున్సిపల్ పరిధిలోని తెలంగాణ మోడల్ స్కూల్‌ను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. మోడల్ స్కూల్ పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. పాఠశాల విద్యాశాఖ రూపొందించిన ప్రణాళిక ప్రకారం సెలబస్ పూర్తి చేయాలని ప్రిన్సిపల్, ఉపాధ్యాయులను ఆదేశించారు. అమె వెంట తహశీల్దార్ దిలీప్‌కుమార్ ఉన్నారు.



సిల్వర్ జాతీయ రహదారిపై ధర్నా చేస్తున్న గ్రామస్థులు

## జాతీయ రహదారిపై బైఠాయించిన ప్రజలు

**-ఆగిపోయిన వాహనాలు... అవస్థలు పడిన ప్రజలు**

**అల్లాదుర్గం, ఆగస్టు 13, ప్రభాతవార్త:** మండల పరిధిలోని సిల్వర్ గ్రామ శివారులోని 161వ జాతీయ రహదారిపై బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదానికి అధికారుల పనితీరే కారణమంటూ సిల్వర్ గ్రామస్థులు బుధవారం సాయంత్రం ఆందోళనకు దిగారు. జాతీయ రహదారిపై ఆగి ఉన్న ఆటోను ఆర్టీసి బస్సు ఢీకొన్న సంఘటనలో ఆటోలోని 5 మంది గాయాలకు గురికాగా ఒకరు మృతి చెందగా మరో నలుగురిని చికిత్స నిమిత్తం జోగిపేట, సంగారెడ్డి ఆసుపత్రులకు తరలించారు. విషయం తెలుసుకున్న గ్రామస్థులు సంఘటన స్థలానికి చేరుకుని అధికారుల తీరుపై ఆగ్రహం చెందుతూ జాతీయ రహదారిపై భైఠాయించిన నిరసన వ్యక్తం చేశారు. రోడ్డుపై తరుచూ ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని, నివారణ చర్యలు తీసుకోవాలని పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోకపోవడంతోనే బుధవారం మరోమారు రోడ్డు ప్రమాదం జరిగిందని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలు జాతీయ రహదారిపై రెండు గంటల పాటు భైఠాయించడంతో అటుగా వచ్చిన వాహనాలు ఎక్కడివి అక్కడే ఆగిపోవడంతో ప్రజలు పాట్లు పడాల్సి వచ్చింది. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని ప్రజలను నచ్చచెప్పి ధర్నాను విరమింప చేశారు. రోడ్డు ప్రమాదంలో గాయపడిన చికోడుకు చెందిన పోచయ్య, మూసాపేట్‌కు చెందిన ప్రవీణ్, పోడచన్‌పల్లికి చెందిన గోపాల్, అరికెలకు చెందిన అంజయ్య, అప్పాజిపల్లికి చెందిన బాలయ్యలు ఉన్నారు. జోగిపేట ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలిస్తుండగా ఓ వ్యక్తి మృతి చెందాడు.



ప్రజలు ధర్నాతో జాతీయ రహదారిపై ఆగిపోయిన వాహనాలు

## 'డ్రగ్స్ వద్దు.. జీవితం ముద్దు' నినాదంతో ముందుకు పోదాం

**మంత్రి పొన్నం ప్రభాకర్**




యువత చేత ప్రతిజ్ఞ చేయిస్తున్న మంత్రి పొన్నం ప్రభాకర్, చిత్రంలో సీపీ అనురాధ

**హుస్నాబాద్ రూరల్, ఆగస్టు 13, ప్రభాతవార్త :** డ్రగ్స్ క్షణ కాలం సంతోషాన్ని కలిగిస్తుందేమో కానీ జీవిత కాలాన్ని నాశనం చేస్తుందని... హుస్నాబాద్‌లో మాదకద్రవ్య వ్యతిరేక సైనికులుగా తయారు కావాలని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పిలుపునిచ్చారు. హుస్నాబాద్‌లో మల్లెచెట్టు చౌరస్తా నుంచి అంబేద్కర్ చౌరస్తా వరకు బుధవారం నిర్వహించిన డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యంగా చేపట్టిన భారీ ర్యాలీని ఆయన ప్రారంభించారు. అనంతరం మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా డ్రగ్స్‌రహిత జీవన శైలికి దూరంగా ఉంటానని విద్యార్థులు, యువతతో ప్రతిజ్ఞ చేయించి మాట్లాడారు. ఎవరైనా మాదక ద్రవ్యాలు వినియోగిస్తే 1908కి అందుబాటులో ఉన్న ప్రభుత్వ అధికారులకు సమాచారం అందించాలన్నారు. మత్తుకు దూరంగా ఉండాలని నాషాయుక్త్ భారత్ అభియాన్ కింద దేశ వ్యాప్తంగా మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థులు,యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలన్నారు. పాశ్చాత్య సంస్కృతి మాదక ద్రవ్యాలను అందరం నిర్మూలించాలన్నారు. డ్రగ్స్ వద్దు...జీవితం ముద్దు అనే నినాదంతో ముందుకు పోవాలన్నారు. కార్యక్రమంలో సిద్దిపేట సీపీ డాక్టర్ అనురాధ, ఆర్డీఓ రామ్మూర్తి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ కెడెం లింగమూర్తి, ఎఎంసి చైర్మన్ కంది తిరుపతిరెడ్డి, వైస్ చైర్మన్ బంక చందు, పిఎసిఎస్ చైర్మన్ బొలిశెట్టి శివయ్య, ఎసిపి సదానందం, సీఐ కొండ్ర శ్రీనివాస్ సీనియర్ నాయకులు వెన్న రాజు, అక్కు శ్రీనివాస్, రవీందర్,మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున్‌గౌడ్, తహశీల్దార్ లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**'వార్త'కు స్పందన**

## మార్కెట్ సముదాయాన్ని త్వరలో ప్రారంభిస్తాం

**జిల్లా మార్కెటింగ్ అధికారి నాగరాజు**

**హుస్నాబాద్ రూరల్, ఆగస్టు 13,ప్రభాతవార్త:** హుస్నాబాద్‌లో నిర్మించిన మార్కెట్ సముదాయం నిరుపయోగమేనా? అంటూ ఈనెల 5న ప్రచురితమైన వార్త కథనానికి జిల్లా మార్కెటింగ్ అధికారి నాగరాజు స్పందించారు. ఈ మేరకు బుధవారం ఆయన విడుదల చేసిన ప్రకటన వివరాలు ఇలా ఉన్నాయి. మార్కెట్ కమిటీ సముదాయంలో మరుగుదొడ్లతో పాటు ఇంకా కొన్ని పనులు పూర్తి కాలేదని..ఆ పనులు పూర్తి కాకపోగా పని చేసే కాంట్రాక్టర్‌కు రూ.54 లక్షల బిల్లు చెల్లించేందుకు ప్రభుత్వం అమోదం తెలపాల్సి ఉందన్నారు. వారం రోజుల్లో కాంట్రాక్టర్‌కు రావాల్సిన బిల్లులు చెల్లించి పనులు పూర్తి చేపిస్తామన్నారు.ఇదే బిల్డింగ్‌కు సంబంధించి ఒక కోటి పది లక్షల కరెంటు బిల్లు ఉండగా అది కాంట్రాక్టర్ కట్టాల్సి ఉందన్నారు. ఈ బిల్లులు పూర్తికాగానే వెంటనే రైతు బజార్‌ను వ్యవసాయ మార్కెక్ కమిటీ హుస్నాబాద్‌కు అప్పగించి ప్రారంభిస్తామని తెలిపారు. ట్రాన్స్ ఫార్మర్ కోసం రూ.4 కోట్ల చెక్కు సిద్ధంగా ఉందన్నారు. బిల్లులకు ప్రభుత్వ క్లియరెన్స్ ఇచ్చిన వెంటనే అక్కడ విద్యుతీకరణ పనులు పూర్తి చేసి వినియోగదారులకు అందుబాటులోకి తెస్తామన్నారు.

## ఆర్మీ ఉద్యోగి తోట అనిల్ మిస్సింగ్..

**పట్టించుకోని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు**



వివరాలను వెల్లడిస్తున్న బాధిత కుటుంబీకులు

**కొమురవెల్లి, ఆగస్టు 13, ప్రభాతవార్త :** మండల పరిధిలోని ఐనాపూర్ గ్రామానికి చెందిన తోట అనిల్ పంజాబ్ రాష్ట్రంలోని డాబార అంబాల జిల్లాలో ఆర్మీ ఉద్యోగం చేస్తున్నారని బాధిత కుటుంబీకులు తేలు ఇస్తారి బుధవారం తెలిపారు. ఈనెల 6న ఐనాపూర్ నుంచి బయలుదేరి 7న ఉదయం చేరుకొని 8న ఉద్యోగంలోచేరిన అనిల్ కుటుంబసభ్యులకు ఫోన్ చేసి నేను చనిపోతున్న అని ఫోన్ చేసి స్విచ్ ఆఫ్ చేశాడని తెలిపారు. ఆ రోజు నుంచి ఈ రోజు వరకు ఆచూకీ తెలియక కుటుంబీకులు ఆందోళన చెందుతున్నారని తెలిపారు. కొమురవెల్లి ఎస్ఐ, సిద్దిపేట సిపిని సంప్రదించి లొకేషన్‌లకోసం ప్రయత్నించినా ఆచూకీ తెలియడం లేదన్నారు. పంజాబ్‌లో మిస్సింగ్ ఎఫ్ఐఆర్ నమోదు చేసి చేతులు దులుపుకున్నారని తెలిపారు. ఆర్మీ యూనిట్ మేజర్‌కు ఫిర్యాదు చేసినా ఇప్పటివరకు కుటుంబీకులకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా దాచిపెట్టడం సరికాదన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతోపాటు ఆర్మీ చొరవ తీసుకొని కొడుకు అనిల్‌ను ఇంటికిచేరేలా చూడాలని కుటుంబీకులు కోరుతున్నారని తెలిపారు.

## రైతులకు యూరియా అందించాలి

**తహసీల్దార్ కార్యాలయాల ఎదుట బిఆర్ఎస్ ఆందోళనలు**

**చిన్నకోడూరు/సిద్దిపేట రూరల్, ఆగస్టు 13, ప్రభాతవార్త :** రైతు ఏడ్చిన రాజ్యం ఎద్దు ఏడ్చిన వ్యవసాయం బాగుపడ్డట్టు చరిత్రలో లేదని బిఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి రాధాకృష్ణశర్మ, మాజీ ఎంపిపి కూర మాణిక్యరెడ్డిలు అన్నారు. మండల కేంద్రంలోని చిన్నకోడూరు తహశీల్దార్ కార్యాలయం ఎదుట రైతులకు సరిపడా యూరియా అందించాలని డిమాండ్ చేస్తూ బిఆర్ఎస్ ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టి పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తహశీల్దార్ సలీం మియాకు అందించారు. అనంతరం వారు మాట్లాడుతూ కాంగ్రెస్ సర్కారుకు రైతుల పట్ల చిత్త శుద్ది లేదని మండిపడ్డారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు క్యూలైన్‌లో చెప్పులు పెట్టి నిలబడిన యూరియా దొరకడం లేదన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రైతులకు సకాలంలో యూరియా, విత్తనాలు, విద్యుత్‌ను అందించడం జరిగిందన్నారు. కాంగ్రెస్ సర్కారు అధికారంలోకి రాగానే యూరియా కొరత మొదలైందన్నారు. వెంటనే రైతులకు సరిపడా యూరియా అందించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు కాముని శ్రీనివాస్, కాముని ఉమేష్‌చంద్ర, మేడికాయల వెంకటేశం, కాల్వ ఎల్లయ్య, కనకరాజు, జంగిటి శ్రీనివాస్, కీసర పాపయ్య తదితరులు పాల్గొన్నారు.

**సిద్దిపేట రూరల్ మండలంలో...**

కాంగ్రెస్ సర్కారు రైతులకు సకాలంలో యూరియాను అందించక పోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని సిద్దిపేట రూరల్ మండలంలోని బిఆర్ఎస్ శ్రేణులు కదం తొక్కారు. సిద్దిపేట రూరల్ మండల తహశీల్దార్ కార్యాలయం ఎదుట ఆందోళన చేపట్టి తహశీల్దార్‌కు పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. కాంగ్రెస్ సర్కారు అధికారంలోకి రాగానే యూరియా కొరత మొదలైందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి వెంటనే రైతులకు సరిపడా యూరియాను అందించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మాజీ ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ శ్రేణులు మారెడ్డి రవీందర్‌రెడ్డి, చందర్‌రావు, ప్రభాకర్‌వర్మ, కిషన్‌రెడ్డి, మోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



తహశీల్దార్ కార్యాలయం ఎదుట ఆందోళన చేస్తున్న బిఆర్ఎస్ శ్రేణులు

**బాలికపై అత్యాచార యత్నం**

## నిందితుడికి ఐదేళ్ల జైలుశిక్ష

**జహీరాబాద్, ఆగస్టు 13, ప్రభాతవార్త:** మైనర్ బాలికపై అత్యాచార యత్నం చేసిన నిందితుడికి 5 సంవత్సరాల కఠిన కారాగార శిక్షను విధించడంతోపాటు వేయి రూపాయల జరిమానా విధిస్తూ బుధవారం స్పెషల్ ఫోక్సో న్యాయమూర్తి జయంతి తీర్పు చెప్పినట్లు ఎస్ఐ కె రాజేందర్‌రెడ్డి పేర్కొన్నారు. ఎస్ఐ రాజేందర్‌రెడ్డి కథనం ప్రకారం...చిరాగ్‌పల్లి పోలీసు ఠాణా పరిధిలో 7 జులై 2020వ మధ్యాహ్నం ఇంటి వద్ద ఒంటరిగా ఉన్న బాలిక(14)పై తండాకు చెందిన రాథోడ్ సంజీవ్(30) అత్యాచార యత్నానికి పాల్పడ్డాడన్నారు. బాలిక చేసిన అల్లరితో నిందితుడు అక్కడి నుంచి పరారయ్యాడన్నారు. బాలిక కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు అప్పట్లో ఎస్ఐగా విధులు నిర్వహించిన కె.గణేష్ కేసు నమోదు చేశారన్నారు. కేసు పూర్వాపరాలను పరిశీలించిన న్యాయమూర్తి జయంతి నిందితుడికి 5 సంవత్సరాల జైలు శిక్షతో పాటు వేయి రూపాయల జరిమాన విధిస్తూ తీర్పు చెప్పారని ఎస్ఐ రాజేందర్‌రెడ్డి తెలిపారు.

## ఘనంగా ప్రైమరీ లెవెల్ మేళా



జిల్లా స్థాయికి ఎంపికైన టిఎల్ఎం

**కొల్చారం, ఆగస్టు 13, ప్రభాతవార్త:** నేడు మండల కేంద్రమైన కొల్చారం మండలంలో ప్రైమరీ లెవెల్ మేళా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. మండలవిద్యాధికారి సత్యనారాయణ రావు ఆధ్వర్యంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఉపేందర్‌రెడ్డి, అంజయ్య ఇందులో మండల కేంద్రంలోని ఉపాధ్యాయ ఉపాధ్యాయులు వారి వారి పాఠశాలలకు సంబంధించినటువంటి టిఎల్ఎం ప్రదర్శించి వారి నైపుణ్యాలను తెలియజేయడం జరిగింది. ఇందులోనుండి 10మందిని జిల్లా స్థాయికి ఎంపిక చేయడం జరిగింది.

## నది, వాగుల పరివాహక ప్రాంతాలకు వెళ్లొద్దు

-ఎస్సై రాజేష్‌నాయక్



చెరువును పరిశీలిస్తున్న అధికారులు

**మునిపల్లి, ఆగస్టు 13, ప్రభాతవార్త:** మునిపల్లి మండల ప్రజలు నదీపరివాహక ప్రాంతాలకు వెళ్లకూడదని ఎస్సై రాజేష్‌నాయక్ అన్నారు. మండలంలో మూడు రోజులుగా వర్షాలు పడుతుండటంతో అప్రమత్తంగా వుండాలన్నారు. చేపలు పట్టుటకు, ఈత కొట్టడానికి వెళ్లరాదన్నారు. చెరువులు, కుంటలు, వాగుల వద్దకు వెళ్లరాదని సూచించారు. చెట్లపై పిడుగులు పడే అవకాశం ఉందని వర్షంపడే సమయంలో చెట్ల కింద ఉండరాదన్నారు. గ్రామాలలోగల విద్యుత్ స్తంభాలను ముట్టరాదని గ్రామాలలో పాడుబడిన ఇళ్లలో ఉండరాదని సూచించారు.

## మాదకద్రవ్యాల నిర్మూలనకు యువత చొరవ చూపాలి

-సంగారెడ్డి పట్టణ సిఐ రమేష్




సమావేశంలో మాట్లాడుతున్న సిఐ రమేష్

**సంగారెడ్డి మున్సిపాలిటీ, ఆగస్టు 13, ప్రభాతవార్త:** జిల్లా శిశుసంక్షేమశాఖ, జిల్లా మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో బేటీ బచావో - బేటీ పడావో కార్యక్రమం, నషా ముక్త్ భారత్ అభియాన్ సంయుక్త అవగాహన కార్యక్రమం, అంతర్జాతీయ యువజన దినోత్సవం ప్రభుత్వ జూనియర్ బాలుర కళాశాల సంగారెడ్డిలో బుధవారం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సంగారెడ్డి టౌన్ సిఐ రమేష్ మాట్లాడుతూ, సైబర్ నేరాలు, ఆన్‌లైన్ భద్రత, పోక్సో చట్టం, మాదకద్రవ్యాల ప్రమాదాలపై విశదీకరించారు. యువత చదువుపై దృష్టి పెట్టి, మాదకద్రవ్యాల నిర్మూలనలో ప్రతి ఒక్కరూ చురుకైనపాత్ర వహించాలని, ఈదిశగా అందరూ ప్రతిజ్ఞచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ శోభారాణి, జిల్లా మహిళా సాధికారత కోఆర్డినేటర్ పల్లవి, హెల్త్ సూపర్వైజర్ విష్ణు, షిటీం సభ్యులు, కానిస్టేబుల్స్, విశాల, ఉమేర, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి ఆధ్వర్యంలో తిరంగా ర్యాలీ

-నర్సాపూర్‌లో రెపరెపలాడిన భారీ జాతీయ జెండా



భారీ తిరంగా ర్యాలీలో పాల్గొన్న బిజెపి నాయకులు, తదితరులు

**నర్సాపూర్, ఆగస్టు 13, ప్రభాతవార్త:** నర్సాపూర్ పట్టణంలో 79వ స్వాతంత్ర్య దినోత్సవ ఉత్సవాల్లో భాగంగా బిజెపి మండల అధ్యక్షులు నీలి నాగేష్, పట్టణ అధ్యక్షులు చంద్రయ్య ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా తిరంగాయాత్ర నిర్వహించారు. ఈ తిరంగాయాత్ర కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మెదక్ జిల్లా బిజెపి అధ్యక్షులు వాల్దాస్ రాధామల్లేష్‌గౌడ్ బిజెవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు సంతోష్‌లు హాజరయ్యారు. ఈసందర్భంగా నర్సాపూర్ పట్టణంలో విద్యార్థులచే సుమారు 300మీటర్ల తిరంగాజాతీయజెండాతో భారీర్యాలీ నిర్వహించారు. ఈర్యాలీనర్సాపూర్‌చౌరస్తానుండి ప్రధానవీధులగుండాసాగింది. కార్యక్రమంలో బిజెపి ఓబిసిమోర్చా రాష్ట్రఉపాధ్యక్షులు పాపగారి రమేష్ గౌడ్, జిల్లా ప్రధానకార్యదర్శి శ్రీనివాస్, రాష్ట్రనాయకులు పెద్ద రమేష్‌గౌడ్, మాజీ కౌన్సిలర్ బుచ్చేస్‌యాదవ్, రాజేందర్, అసెంబ్లీ కన్వీనర్ హెచ్‌వి రమణారావు, జిల్లా ఎస్టీమోర్చా ప్రధానకార్యదర్శి రాములునాయక్, నాయకులు బాదే బాలరాజ్, సంఘసాని రాజురామ్‌రెడ్డి, ఆంజనేయులుగౌడ్, యాదగిరి, అరవింద్‌గౌడ్, సంజీవరెడ్డి, అశోక్, శ్రీకాంత్, శ్రీనివాస్, విద్యార్థినీవిద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## సొంతనిధులతో విద్యుత్‌స్తంభాలు వీధిదీపాలు

-ఏర్పాటు చేయించిన మాజీ కౌన్సిలర్ లతారమేష్‌యాదవ్

**నర్సాపూర్, ఆగస్టు 13, ప్రభాతవార్త:** నర్సాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని రెండవవార్డులో విద్యుత్‌స్తంభాలు, వీధి లైట్లులేక కాలనీవాసులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. ఈవిషయం తెలుసుకున్న రెండవవార్డు మాజీ కౌన్సిలర్ ఎర్రగొల్ల లతారమేష్‌యాదవ్ వెంటనేస్పందించి కాలనీలో ఎదుర్కొంటున్న సమస్యలను చూసి తనసొంత నిధులతో కాలనీలో విద్యుత్ స్తంభాలతోపాటు వీధిదీపాలు ఏర్పాటుచేశారు. ఈసందర్భంగా కాలనీవాసులు ఆనందం వ్యక్తంచేస్తూ లతారమేష్‌యాదవ్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.



వీధిలైట్లు ఏర్పాటు చేయిస్తున్న మాజీ కౌన్సిలర్ లతా రమేష్‌యాదవ్

# రైతులకు న్యాయ సేవలు అందించడమే లక్ష్యం



మాట్లాడుతున్న రైతు సంక్షేమ కమిషన్ సభ్యులు

**కొల్చారం, ఆగస్టు 13, ప్రభాతవార్త:** పంటలు సాగు చేసే రైతులకు న్యాయ సేవలు అందించడమే లక్ష్యం అని తెలంగాణ రాష్ట్ర రైతు సంక్షేమకమిషన్ సభ్యులు భూమి సునీల్ అన్నారు. బుధవారం మండల కేంద్రం కొల్చారంలోని రైతు వేదికలో నిర్వహించిన సాగు న్యాయ యాత్ర రైతు ముఖాముఖి కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. పంటలు సాగు చేసే రైతులు విత్తనం వేసిననాటి నుంచి పంట చేతికొచ్చే వరకు ఎదుర్కొంటున్న అనేకసమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వంచేసిన చట్టాలను ఈ కార్యక్రమంలో రైతులకు తెలియజేశారు. లీవ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఈ న్యాయాధికార కార్యక్రమాన్ని చేపట్టినట్లు ఆయన పేర్కొన్నారు. తినడానికి తిండి కోసం పంటలు పండించే దశ నుండి మార్కెట్లో విక్రయం, వ్యవసాయ రంగంలో మార్పులు, రైతులు ఎదుర్కొంటున్న సవాళ్ల పరిష్కారం కోసం సాగు విధానంలో వస్తున్న మార్పులకు తగ్గట్టు ప్రభుత్వం ఎన్నో చట్టాలు అమలు చేసిందన్నారు. విత్తనం వల్ల నష్టం కలిగితే రైతులు పరిహారం పొందవచ్చని, పంటల సాగులో సాగునీరే కీలకమని, ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం బ్యాంకులో రైతులకు పంట రుణాలు ఇవ్వాలని, పంటలకు బీమా సైతం ప్రభుత్వం అందిస్తుందని ఆయన ఈసందర్భంగా అన్నారు. కార్యక్రమంలో స్థానిక తహసీల్దార్ శ్రీనివాస్‌చారి, వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు.

## శిథిలావస్థలో ఉన్న ఇళ్లు ఖాళీచేయాలి



శిథిలావస్థలోని ఇళ్లను ఖాళీచేయాలని చెబుతున్న మున్సిపల్ అధికారులు

**జోగిపేట, ఆగస్టు 13, ప్రభాతవార్త:** మరికొన్ని రోజులపాటు భారీ వర్షాలున్నాయన్న వాతావరణశాఖ హెచ్చరికల నేపథ్యంలో బుధవారం అందోలు-జోగిపేట మున్సిపాలిటీ పరిధిలో అన్ని వార్డులలో ప్రధానంగా శిథిలావస్థలో ఉన్న ఇళ్లను గుర్తించి, అందులో నివసించేవారిని వేరే ఇళ్లలోకి వెళ్లాలని మున్సిపల్ అధికారులు సూచించారు. అలాగే వర్షాల కారణంగా వ్యాధులు ప్రబలకుండా ఫాగింగ్ చేయటంతోపాటు కొన్ని వార్డులలో యాంటి లార్వా పిచికారి చేయించారు. ప్రజలుకూడా తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మున్సిపల్ అధికారులు కోరారు. భారీవర్షాల వల్ల ఏవైనా ఇబ్బందులుతలెత్తితే 8121232528 నెంబరుకి కాల్ చేయాలని మున్సిపల్ అధికారులు తెలిపారు.

## యువత మత్తుపదార్థాలకు దూరంగా ఉండాలి

**పాపన్నపేట, ఆగస్టు 13, ప్రభాతవార్త:** యువత మత్తు పదార్థాల జోలికి వెళ్లి తమ జీవితాలు నాశనం చేసుకోవద్దని ఎస్సై శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. నషాముక్తలో భాగంగా జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు ఆదేశాలమేరకు బుధవారం మత్తుపదార్థాల నిర్మూలనపై పాపన్నపేట జూనియర్ కళాశాల విద్యార్థులతోకలిసి ప్రతిజ్ఞచేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ...విద్యార్థులు చెడువ్యసనాల వైపు వెళ్లొద్దన్నారు. డ్రగ్స్ బారిన పడకుండా ఉండటానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. మంచి అలవాట్లతో జీవిత లక్ష్యాలను సాధించాలని సూచించారు. ఎక్కడైనా డ్రగ్స్ అమ్మకం, కొనుగోలు కనిపిస్తే తక్షణం పోలీసులకు సమాచారం అందించాలన్నారు. సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ నర్సింలు, అధ్యాపకులు సంతోష్, పోలీసు సిబ్బంది బస్వరాజు, ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

## డ్రగ్స్‌పై అవగాహన కలిగి ఉండాలి



విద్యార్థులకు డ్రగ్స్‌పై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

**సిర్గాపూర్, ఆగస్టు 13, ప్రభాతవార్త:** పొగాకు ఉత్పత్తులు, వాటి వల్ల ఒనగూరు అనారోగ్య సమస్యలపై విద్యార్థులు అవగాహన పొంది ఉండాల్సిన అవసరం ఉందని ఎస్ఐ మహేష్ సూచించారు. బుధవారం మండలంలోని వాసర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నషా ముక్త్ భారత్ అభియాన్ ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఎస్ఐ మహేష్ విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. యువత డ్రగ్స్ బారిన పడకుండా ఉండాలని సూచించారు. డ్రగ్స్ అమ్మినా, కొనుగోలు చేసినా, అక్రమంగా రవాణా చేసినా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. డ్రగ్స్‌కు దూరంగా ఉంటామని విద్యార్థులతో ఎస్ఐ మహేష్ ప్రతిజ్ఞ చేయించారు.

## పాపన్నపేటలో ఘనంగా టిఎల్ఎం మేళా

**పాపన్నపేట, ఆగస్టు 13, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన పాపన్నపేట ఉన్నత పాఠశాలలో బుధవారం టిఎల్ఎం మేళా ఘనంగా ప్రారంభమైంది. ఈకార్యక్రమాన్ని మండల విద్యాధికారి ప్రతాపరెడ్డి ప్రారంభించారు. ఈసందర్భంగా మండలపరిధిలోని 50ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల నుండి సుమారు 128ఎగ్జిబిట్లు తెచ్చారు. ఇందులో ఎంపికైన వాటిని మెదక్ జిల్లాస్థాయి ఎగ్జిబిట్ల ఎంపిక కార్యక్రమానికి తీసుకెళ్తామని ఎంఈఓ తెలిపారు. కార్యక్రమంలో పాపన్నపేట, కుర్తివాడ, కొత్తపల్లి, కాంప్లెక్స్ హెచ్ఎంలు మహేశ్వర్, శ్రీనివాసరావు, రామ్‌కిషన్, మహేశ్వరి, దత్తురెడ్డి, వివిధకమిటీల ఉపాధ్యాయులు, పంతులు రాజు, బాలరాజు, మంగ నర్సింలు, తదితరులు పాల్గొన్నారు.

## భారీవర్షాల వల్ల ప్రజలు అప్రమత్తంగా వుండాలి

**కొల్చారం, ఆగస్టు 13, ప్రభాతవార్త:** భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ప్రభుత్వం ప్రకటించినందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తహసీల్దార్ శ్రీనివాస్‌చారి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎవరైనా పాత ఇళ్లు ఉండి మెత్తబడి ఉన్న వర్షాల వల్ల ఇబ్బందిగా ఉంటే తహసీల్దార్ కార్యాలయంలో సమాచారం అందించాలని ఆయన కోరారు. మంజీరానది పరివాహక ప్రాంత ప్రజలు, పశువుల, గొర్రెల కాపరులు, చేపలవేటకు వెళ్లేవారు అటువైపు వెళ్ళవద్దని ఆయన సూచించారు. సింగూర్ ప్రాజెక్టు ఎగువ ప్రాంతాల్లో భారీవర్ష సూచన వలన, ప్రాజెక్టుకులోకి 5,000క్యూసెక్కుల వరదనీరు వస్తున్నది. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ప్రాజెక్టు పవర్ హౌస్, ప్రాజెక్టు గేట్లద్వారా వరద నీటిని ఏ సమయంలోనైనా నదిలోకి వదలడం జరుగుతుందన్నారు. ప్రాజెక్టు దిగువప్రాంతాల వారు తగిన ముందస్తు జాగ్రత్తలు తీసుకోగలరు. మంజీరానది పరివాహక ప్రాంతాల ప్రజలు మరింత అప్రమత్తంగా ఉండాలని, ముఖ్యంగా పశువులు, గొర్రెల కాపరులు, చేపలవేటకు పోయేవారు నదిలోనికి వెళ్లరాదని కొల్చారం తహసీల్దార్ శ్రీనివాస్‌చారి, పోలీసులు కోరారు.

## 50శాతం సుంకం హేయమైన చర్య: సిపిఐ




దిష్టిబొమ్మ దగ్ధం చేస్తున్న సిపిఐ నాయకులు

**సంగారెడ్డి మున్సిపాలిటీ, ఆగస్టు 13, ప్రభాతవార్త:** అమెరికా, భారతదేశంపై 50శాతం సుంకాన్ని విధించడాన్ని వ్యతిరేకిస్తూ క్విట్ ఇండియా స్ఫూర్తితో క్విట్ కార్పొరేట్ అనే నినాదంతో ఎఐటియుసి, రైతు సంఘం ఆధ్వర్యంలో బుధవారం అమెరికా దేశాధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ దిష్టి బొమ్మను సిపిఐ కార్యాలయం నుండి కొత్త బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించి దిష్టిబొమ్మను దహనం చేశారు. అనంతరం ఎఐటియుసి జిల్లా అధ్యక్షులు ఎంఎ రెహమాన్, రైతుసంఘం జిల్లాకార్యదర్శి విష్ణువర్ధన్‌రెడ్డిలు మాట్లాడుతూ, ఎగుమతి దిగుమతిపై 50శాతం సుంకం విధించడం హేయమైన చర్య అని అన్నారు. భారతదేశంపై 50శాతంసుంకం రద్దుచేయడంలో ప్రధాని ఎందుకు విఫలమయ్యారని ప్రశ్నించారు. కార్యక్రమంలో సంజీవరెడ్డి, శివశంకర్, మెహబూబ్ ఖాన్, ఖాజా, లక్ష్మి ్మ, శివలీల, నర్సమ్మ, కిట్టు, మహేష్, సుజాత, సునీత, పద్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

## లోతట్టు ప్రాంతాల వారు సురక్షిత ప్రాంతాలకు చేరుకోవాలి

**కొండాపూర్, ఆగస్టు 13, ప్రభాతవార్త:** కొండాపూర్ మండల పరిధిలోని అన్ని గ్రామాల లోతట్టు ప్రాంతాలలో నివాసం ఉండే ప్రజలు సురక్షిత ప్రాంతాలకు చేరుకోవాలని బుధవారం ఎస్ఐ సోమేశ్వరి ఒక ప్రకటనలో తెలిపారు. అత్యవసరమైతే తప్ప ఇళ్లలో నుండి బయటికి రాకూడదన్నారు. రానున్న మూడు రోజుల్లో జిల్లాలో భారీవర్షాలు కురుస్తాయని, వాతావరణశాఖ సూచించిందని, భారీ వర్షాల దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అత్యవసరమైతే తప్ప ఇళ్లలోనుండి బయటికి రాకూడదని, ప్రయాణాలు వాయిదా వేసుకోవాలని సూచించారు. ప్రమాద కారణాల దృష్ట్యా లోతట్టు ప్రాంతాలలో నివాసం ఉండే ప్రజలు సురక్షిత ప్రాంతాలకు చేరుకోవాలని అన్నారు. అత్యవసర సమయంలో డయల్ 100 లేదా జిల్లా పోలీస్ కంట్రోల్ రూమ్ నంబర్ 8712656739, కొండాపూర్ పోలీస్ స్టేషన్ 8712656748ను సంప్రతించవలసిందిగా సూచించారు. రైతులు పొలాలోన్ల విద్యుత్ మోటార్ల వద్ద జాగ్రత్తలు వహించాలని, విద్యుత్ స్తంభాలను గాని, వైర్లను కానీ చేతులతో తాకకూడదని హెచ్చరించారు. నీరు నిలువ ఉన్న విద్యుత్ స్తంభాల దగ్గర నుండి వెళ్లరాదని తెలిపారు. వాగులు వంకలు బ్రిడ్జలపైనుండి పొంగి, పొరలే సమయంలో దాటాడానికి ప్రయత్నించరాదన్నారు. పాతభవనాల కింద, శిథిలావస్థలో ఉన్న భవనాలప్రక్కన నివాసం ఉండరాదని ఎస్ఐ సోమేశ్వరి అన్నారు.

## అధ్యాపక పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

**కొల్చారం, ఆగస్టు 13, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల కళాశాల కొల్చారం నందు ఖాళీగా ఉన్న అధ్యాపక పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని కళాశాల ప్రిన్సిపాల్ సత్యకుమారి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. గణితంలో ఒకటి, ఆంగ్లంలో ఒకటి, రసాయన శాస్త్రంలో ఒక పోస్టు ఖాళీగా ఉన్నాయని ఆమె తెలిపారు. అర్హులైన మహిళా అభ్యర్థులు బిఈడితోపాటు సంబంధిత సబ్జెక్టులో పిజి చేసి ఉండాలని ఆమె ఈసందర్భంగా తెలిపారు. ఈనెల 20వ తేదీ బుధవారం వరకు సంబంధిత పత్రాలతో కళాశాలలో దరఖాస్తు చేసుకోగలరని ఆమె తెలిపారు.

# భారీవర్షాల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలి

-హత్నూర తహసీల్దార్ ఫర్హీన్ షేక్



సమావేశంలో మాట్లాడుతున్న తహసీల్దార్ ఫర్హీన్ షేక్

**హత్నూర, ఆగస్టు 13, ప్రభాతవార్త:** భారీవర్షాలు కురుస్తాయని వాతావరణశాఖ హెచ్చరించిన నేపథ్యంలో హత్నూర మండలంలోని పంచాయతీ కార్యదర్శులు, ఇతర ప్రభుత్వ శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకోవాలని హత్నూర తహసీల్దార్ ఫర్హీన్ షేక్ అన్నారు. బుధవారం హత్నూరలో నిర్వహించిన పంచాయతీ కార్యదర్శుల సమావేశంలో తహసీల్దార్ మాట్లాడుతూ వర్షాలు అధికంగా కురిసే సమయంలో ప్రజలను అప్రమత్తంగా ఉండేలా అవగాహన కల్పించాలని, పాత ఇళ్లలో జనాలు ఉండకుండా చూడాలని, నదీపరివాహక ప్రాంతాలకు రైతులు, చేపలవేటకు వెళ్లేవారిని వెళ్ళవద్దు అని సూచించాలని అన్నారు. కూలిపోవడానికి సిద్ధంగా ఉన్న ఇళ్లను గుర్తించి అధికారులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. వర్షాల వల్ల ఎవరైనా ప్రజలు ఇబ్బందిపడ్డా, ప్రజలకు సహకారాలు అందించాల్సిన అవసరం వచ్చినప్పుడు తనకు నేరుగా ఫోన్ చేయాలని పంచాయతీ కార్యదర్శులకు తహసీల్దార్ సూచించారు. సమావేశంలో హత్నూర ఎంపిడివో శంకర్, ఎంపి ఓ.యూసుఫ్ మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన పంచాయతీ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

## భూచట్టాలపై రైతులకు అవగాహన ఉండాలి

-రైతుసంక్షేమ కమిషన్ సభ్యులు భూమి సునీల్



కార్యక్రమంలో మాట్లాడుతున్న రైతుసంక్షేమ కమిషన్‌సభ్యులు భూమి సునీల్

**నర్సాపూర్, ఆగస్టు 13, ప్రభాతవార్త:** రైతులకు పంటలతో పాటు భూచట్టాలపై కూడా అవగాహన కలిగి ఉండాలని రైతుసంక్షేమ కమిషన్ సభ్యులు భూభారతి రూపకర్త భూమి సునీల్ అన్నారు. బుధవారం లిప్స్ సంస్థ ఆధ్వర్యంలో రైతులకు భూచట్టాలపై అవగాహన కల్పించేందుకు నర్సాపూర్‌లోని రైతువేదికలో సాగున్యాయయాత్ర కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశానికి ముఖ్యఅతిథిగా భూమి సునీల్ అధ్యక్షత వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు భూచట్టాలపై అవగాహనకల్పించేందుకు ఈకార్యక్రమాన్ని నిర్వహించామన్నారు. ఈసందర్భంగా రైతులకు భూసమస్యలు విత్తనాలు సాగునీటి సమస్యలు పంటబీమా మార్కెట్ సంబంధిత సమస్యలు వంటి వాటిపై అవగాహన ఉండాలని పేర్కొంటూ ఈసమస్యలపై అవగాహన కల్పించారు. అనంతరం భూదాన్ బోర్డు మాజీ చైర్మన్ గున్న రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ రైతులు సేంద్రియ పద్ధతులతో వ్యవసాయం చేయడం లాభసాటిగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో లిప్స్ సంస్థ ప్రతినిధులు ప్రవీణ్, సందీప్, రైతుకమిషన్ చైర్మన్ శ్రీహరి వెంకటప్రసాద్, మండల తహసీల్దార్ శ్రీనివాస్, మండల వ్యవసాయాధికారిణి దీపిక, పిఏసిఎస్ చైర్మన్ రాజుయాదవ్, రైతురక్షణసమితి జిల్లా అధ్యక్షుడు పత్రాల యాదగౌడ్, రైతురక్షణసమితి జిల్లా సలహాదారులు మిరియాల చంద్రశేఖర్, ఏఈఓలు మోహన్, దుర్గాప్రసాద్, లక్ష్మీ ్మ, హరీష్, రెవెన్యూ అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## మత్తు, మాదకద్రవ్యాల నివారణలో యువత భాగస్వాములు కావాలి

-నర్సాపూర్ ఎంపిడివో మధులత

**నర్సాపూర్, ఆగస్టు 13, ప్రభాతవార్త:** మత్తు మాదకద్రవ్యాల నివారించడానికి జరుగుతున్న పోరాటంలో యువత క్రియాశీలక పాత్ర పోషించి భాగస్వాములు కావాలని ఎంపిడివో మధులత అన్నారు. బుధవారం పెద్దచింతకుంటలోని నర్సాపూర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు మత్తు మాదకద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నర్సాపూర్ ఎంపిడివో మధులత హాజరయ్యారు. ఈసందర్భంగా మత్తు మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా నివారణపై అందరిచేత ప్రతిజ్ఞ చేయించారు. ఈసందర్భంగా ఎంపిడివో మధులత మాట్లాడుతూ మత్తు మాదకద్రవ్యాలను అలవాటు చేసుకుని యువత తమభవిష్యత్తును నాశనంచేసుకోవద్దని సూచించారు. చుట్టూ పరిసర ప్రాంతాల్లో మత్తు పదార్థాల వినియోగం, అమ్మకం, అక్రమ రవాణా చేసేవ్యక్తుల సమాచారాన్ని సంబంధిత అధికారులకు సూచించాలని ఎంపిడివో మధులత అన్నారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ యూనిట్ వన్,టూ ప్రోగ్రాం ఆఫీసర్ శ్రీనివాస్, సురేష్‌కుమార్, అధ్యాపకులు ఆదెప్ప, రమేష్, రవికుమార్, హేమంత్‌కుమార్, మహేందర్‌రెడ్డి, రాజు, రాములు, నాన్‌టీచింగ్ సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ లైబ్రేరియన్ల దినోత్సవం

**నర్సాపూర్, ఆగస్టు 13, ప్రభాతవార్త:** నర్సాపూర్ పట్టణ సమీపంలోని స్థానిక బివిఆర్ఐటి కళాశాలలో గ్రంథాలయశాస్త్ర పితామహుడు డాక్టర్ ఎస్సార్ రంగనాథన్ జన్మదినాన్ని పురస్కరించుకొని బుధవారం బివిఆర్ఐటి ఇంజనీరింగ్ కళాశాలలో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి ఘనంగా జాతీయ లైబ్రేరియన్ల దినోత్సవ వేడుకలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ లక్ష్మణప్రసాద్, ఎన్.కృష్ణారావు, సంజీవరెడ్డి, ఎ. మల్లికార్జున, కళాశాల మేనేజర్ బాపిరాజు, టిఎల్ఎన్ ఎవో సురేష్, సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## నషాముక్త భారత్ కార్యక్రమం నిర్వహించిన ఎస్సై



నషాముక్తభారత్ వ్యసనరహిత జీవనంపై ప్రతిజ్ఞచేస్తున్న విద్యార్థులు

**వెల్దుర్తి, ఆగస్టు 13, ప్రభాతవార్త:** మండలంలోని కుకునూరు గ్రామంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులతో నషా ముక్త భారత్ కార్యక్రమాన్ని సిబ్బంది నిర్వహించారు. ఈసందర్భంగా ఎస్సై రాజు మాట్లాడుతూ విద్యార్థులకు వ్యసనపదార్థాల వల్ల కలిగే శారీరక, మానసిక, సామాజిక నష్టాల గురించి వివరంగా వివరించారు. ఈకార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ బి.శ్రీనివాసులు, అధ్యాపకబృందం, నాన్‌టీచింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కేసులను పరిష్కరించాలి

-తూప్రాన్ డిఎస్పి జె.నరేందర్‌గౌడ్



పోలీస్‌స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీచేసిన డిఎస్పి జె.నరేందర్‌గౌడ్

**నర్సాపూర్, ఆగస్టు 13, ప్రభాతవార్త:** పెండింగ్‌లో ఉన్న పలుకేసులను ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి సమర్థవంతంగా పరిష్కరించాలని తూప్రాన్ డిఎస్పి నరేందర్‌గౌడ్ అన్నారు. బుధవారం నర్సాపూర్ పోలీస్‌స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసి స్టేషన్ రికార్డులను కేసు డైరీలను హిస్టరీ షీట్స్ పెండింగ్ కేసులను పరిశీలించారు. ఈసందర్భంగా డిఎస్పి నరేందర్‌గౌడ్ మాట్లాడుతూ రాత్రివేళల్లో పెట్రోలింగ్ తప్పనిసరిగా నిర్వహించాలని 100/112 ప్రజలనుండి వచ్చిన కాల్స్‌ను వెంటనే స్పందించాలని మాదకద్రవ్యాల అక్రమ రవాణా అరికట్టాలని సైబర్ నేరాలపై ప్రజలను చైతన్యంచేయాలని ఫిర్యాదుచేయడానికి వచ్చిన బాధితులపట్ల మర్యాదగా నడుచుకోవాలని అన్నారు. కార్యక్రమంలో సిఐ జాన్‌రెడ్డి, ఎస్సై బి. లింగం, రైటర్ సురేష్, సిబ్బంది కవిత, ప్రేమ్‌కుమార్ ఉన్నారు.

## విశ్రాంత ఉద్యోగుల సంఘం ఎన్నిక

-అధ్యక్షుడిగా హనుమంత్‌రెడ్డి

**వెల్దుర్తి, ఆగస్టు 13, ప్రభాతవార్త:** వెల్దుర్తి మండలం విశ్రాంత ఉద్యోగుల సంఘం ఎన్నికలు బుధవారం ఏకగ్రీవంగా జరిగాయి. ఎన్నికల అధికారి శ్యాంసుందర్ ఆధ్వర్యంలో అబ్జర్వర్ సత్యనారాయణ ఆధ్వర్యంలో జరిగే అధ్యక్షుడిగా వి.హనుమంత్ రెడ్డి, కార్యదర్శిగా కె.కిష్టయ్య, ఫైనాన్స్ సెక్రటరీ ఎస్.లక్ష్మణరావు. అసోసియేట్ ప్రెసిడెంట్‌గా ఎ.నరసింహచారి, ఉపాధ్యక్షులుగా ఎస్. క్రిష్టయ్య, ఎస్.హైమావతి, జాయింట్ సెక్రటరీగా టిబికె గోవింద్, ఆర్గ నైజింగ్ సెక్రటరీగా షరీఫాబేగం, పబ్లిక్‌సిటీ సెక్రటరీగా ఓహెచ్ కృష్ణమూర్తి. లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## ఘనంగా కన్యకాపరమేశ్వరి ఆలయ ఉత్సవాలు



రామాయంపేటలో అమ్మవారి ఊరేగింపు దృశ్యం

**రామాయంపేట, ఆగస్టు 13, ప్రభాతవార్త:**
రామయంపేట పట్టణంలోని శ్రీవాసవి కన్యకాపరమేశ్వరి ఆలయం అష్టమ వార్షికోత్సవ ఉత్సవాలను భక్తులు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఉదయం ఆర్యవైశ్య మహిళలచే కలశాల ఊరేగింపు, అమ్మవారికి పంచామృతాలతో అభిషేకము, గణపతి హోమము, తీర్థప్రసాద వితరణ గావించారు. తదుపరి అన్నదానకార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు అధికసంఖ్యలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో అధ్యక్షులు గుండు సత్యనారాయణ, సెక్రెటరీ ఎనిశెట్టి అశోక్, కమిటీ మెంబర్లు చిగుళ్లపల్లి వెంకటేశం, వైశ్యసంఘం సెక్రెటరీ పల్లెర్ల రమేష్, తోట గగన్, యాద నాగరాజ్, తోట కిరణ్, కందుకూరు శ్రీనివాస్, ఇమ్మడి శ్రీనివాస్, గజవాడ శ్రీనివాస్, కాసం రాజు, కాసం సంతోష్, ఆర్యవైశ్య మహిళా అధ్యక్షురాలు శ్రీమతి ఎనిశెట్టి శ్రీవాణి అశోక్, సెక్రెటరీ కొమ్మర్ల లావణ్య, కోశాధికారి గుండు శ్యామల, పిఆర్ఓ కొండేరి మౌలిక, మహంకాళి దేవస్థానం డైరెక్టర్ దారం సంతోష్, కాముని శంకరయ్య, ఆర్యవైశ్య సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామస్థులే స్వయంగా రోడ్డుకు మరమ్మతులు



మనూర్‌లో రోడ్డును బాగుచేసుకుంటున్న గ్రామస్థులు

**మనూర్, ఆగస్టు 13, ప్రభాతవార్త:**
ఎవరో వస్తారని, ఏదో చేస్తారని ఎదురు చూడకుండా ఆ గ్రామస్థులు తాము నిత్యం ఎదుర్కొంటున్న సమస్యలను వారే పరిష్కరించుకునేందుకు నడుం బిగించారు. ఇందుకు సంబంధించి పూర్తి వివరాల్లోకి వెళితే... మండల కేంద్రమైన మనూర్‌లోని ప్రధాన రోడ్డు పూర్తిగా గుంతల మయం కావడంతో నిత్యం గ్రామస్థులతో పాటు జహీరాబాద్ నుంచి నారాయణఖేడ్ వైపు వెళ్లే వాహనచోదకులు పాట్లుపడుతూ వస్తున్నారు. చిన్నపాటి చినుకులు కురిసినా అటుగా ప్రయాణించడం నరకంగా మారడంతో గ్రామస్థులు తమ స్వంతఖర్చులతో రోడ్డుపై తాత్కాలిక మరమ్మతులు చేసుకున్నారు. సంబంధిత అధికారులు, పాలకులు స్పందించి నిత్యం వందలాది వాహనాలు తిరిగాడే రోడ్డుకు శాశ్వత మరమ్మతులు చేయించాలని ప్రజలు యం. మల్లేష్, మాణిక్, హన్మారెడ్డి, నర్సింహారెడ్డి, దస్తగిరి, నర్సింలు తదితరులు సూచించారు.

## భారీవర్షాలతో అప్రమత్తంగా ఉండాలి

**-ఎస్ఐ దోమ సుజిత్**

**న్యాల్‌కల్, ఆగస్టు 13, ప్రభాతవార్త:**
రానున్న మూడు నాలుగు రోజులు భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరించినందుకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ దోమ సుజిత్ మండల ప్రజలకు సూచించారు. అత్యవసరమైతే తప్ప ప్రజలు ఇంటి గడప దాటరాదన్నారు. గ్రామ శివారులోని వాగులు, వంకలు, చెరువులు పొంగి బొర్లే అవకాశాలు ఉంటాయని, అందుకు చేపలు పట్టేందుకు, సరదాగా వీక్షించేందుకు ప్రజలు వెళ్లవద్దన్నారు. పాడుబడిన ఇండ్లలో ఉండకూదని సూచించారు. అత్యవసరమైతే పోలీసులకు సమాచారం అందించాలని, ఆదుకుంటామని ఎస్ఐ దోమ సుజిత వివరించారు.

## టిఎల్ఎం మేళాను ప్రారంభించిన ఎంఈఓ



టిఎల్‌ఎంమేళా కార్యక్రమాన్నిప్రారంభిస్తున్న ఎంఈఓ నాగారం శ్రీనివాస్

**సిర్గాపూర్, ఆగస్టు 13, ప్రభాతవార్త:**
మండలస్థాయి టిఎల్ఎం మేళా కార్యక్రమాన్ని బుధవారం మండల విద్యాధికారి నాగారం శ్రీనివాస్ ప్రారంభించారు. కార్యక్రమంలో కడ్పల్, వాసర్ స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు వెంకటేశం, మంజుల దేశ్‌పాండే, సిర్గాపూర్ కాంప్లెక్స్ ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు లక్ష్మణ్, ఆయాపాఠశాలల ప్రధానోపాధ్యాయులు, సిఆర్‌పిలు, ఎంఐఎస్, ఐఈఆర్‌టిలు, తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్యదర్శులు అందుబాటులో ఉండాలి

**-పంచాయితీ కార్యదర్శులకు ఎంపిడిఓ శంకర్ సూచన**



పంచాయతీ కార్యదర్శులకు సూచనలు చేస్తున్న ఎంపిడిఓ శంకర్

**చౌటకూరు, ఆగస్టు 13, ప్రభాతవార్త:**
భారీవర్షాలు కురుస్తున్న కారణంగా పంచాయతీ కార్యదర్శులు గ్రామంలో ఉంటూ ప్రజలకు అందుబాటులో ఉండాలని ఎంపిడిఓ శంకర్ సూచించారు. మండలపరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులతో ఎంపిడిఓ ప్రత్యేకంగా సమావేశం అయి పలుసూచనలు చేశారు. భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణశాఖ హెచ్చరికలు జారీచేసినందున కార్యదర్శులు అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. నీటినిల్వలు, చెరువులు, వాగులు ఉప్పొంగేప్రమాదం ఉన్నప్రాంతాలను ముందస్తుగా పరిశీలించి కావాల్సిన ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. అత్యవసర సమయాల్లో మండలకార్యాలయానికి చేరవేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఆయాగ్రామాల పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## హర్ ఘర్ తిరంగా ర్యాలీ...

**పాపన్నపేట, ఆగస్టు 13, ప్రభాతవార్త:**
ప్రధానమంత్రి పిలుపుమేరకు మండల కేంద్రమైన పాపన్నపేట ఉన్నత పాఠశాలలో హర్‌ఘర్‌తిరంగా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పాపన్నపేట ఉన్నతపాఠశాల విద్యార్థులు పాఠశాల నుండి గ్రామంలోని పురవీధులగుండా ర్యాలీనిర్వహించారు. ఘర్‌ఘర్‌తిరంగా, హర్‌ఘర్‌తిరంగా అంటూ నినాదాలు చేస్తూ జాతీయ జెండాలు చేతబూని పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలోఉపాధ్యాయులు ప్రవీణ్, శ్రావణ్, రమేష్, యాదయ్య, భట్టు నాగరాజు, శ్రీహరి, కృష్ణకాంత్, మోహన్‌రావు, ఇందిరా, మహబూబ్‌తో పాటు ఎన్సిసి విద్యార్థులు పాల్గొన్నారు.

# స్థానికులకు ఉద్యోగ అవకాశాలు కల్పించండి

**-పాలిటెక్నిక్ కళాశాల నిర్మాణానికి సహకరించండి**
**-బిహెచ్ఈఎల్ ఈడిని కోరిన ఎమ్మెల్యే జీఎంఆర్**



బిహెచ్ఈఎల్ ఈడితో సమావేశం అయిన ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి

**రామచంద్రాపురం, ఆగస్టు 13, ప్రభాతవార్త:**
అర్హత ఉన్న స్థానికులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని బిహెచ్ఈఎల్ పరిశ్రమ యాజమాన్యాన్ని పటాన్‌చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్‌రెడ్డి కోరారు. బుధవారం బిహెచ్ఈఎల్ పరిశ్రమ అడ్మిన్ కార్యాలయంలో పరిశ్రమ ఈడి భరణి రాజాతో ఎమ్మెల్యే ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. పరిశ్రమలో చేపడుతున్న ఉద్యోగాలను అర్హత కలిగిన స్థానికులతో చేపడితే నియోజకవర్గంలో నిరుద్యోగ సమస్య తీరడంతోపాటు ఆర్థిక అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. దీనికి స్పందించిన ఈడి భరణి రాజా ఇటీవల 515 ఉద్యోగాలను భర్తీ చేసేందుకు నోటిఫికేషన్ జారీ చేశామని, సెప్టెంబర్ 12వ తారీఖులోగా దరఖాస్తులు చేసుకోవాలని నిరుద్యోగులకు సూచించామన్నారు. ప్రభుత్వం మంజూరు చేసిన పాలిటెక్నిక్ కళాశాలకు భవన నిర్మాణానికి పరిశ్రమ సిఎస్ఆర్ ద్వారా నిధులు కేటాయించాలని ఎమ్మెల్యే కోరారు. ఇక్రిశాట్ ఫెన్సింగ్ ఏరియాలోగల పురాతన దేవాలయాన్ని పునర్నిర్మించేందుకు సహకారం అందించాలన్నారు. సంస్థ ఉన్నతాధికారులతో చర్చించి సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని ఈడి ఎమ్మెల్యేకు హామీ ఇచ్చారు. సమావేశంలో బిహెచ్ఈఎల్ ఎజిఎం సురన్‌ప్రసాద్ పాల్గొన్నారు.

# నల్లవాగు జలాశయాన్ని పరిశీలించిన సబ్ కలెక్టర్

**-నల్లవాగు జలాశయం, కమలాపూర్ చెరువులను పరిశీలిస్తున్న సబ్ కలెక్టర్ ఉమాభారతి**



నల్లవాగు జలాశయాన్ని పరిశీలిస్తున్న సబ్ కలెక్టర్ ఉమాభారతి

**సిర్గాపూర్, ఆగస్టు 13, ప్రభాతవార్త:**
మండలంలోని నల్లవాగు జలాశయాన్ని బుధవారం నారాయణఖేడ్ డివిజన్ సబ్ కలెక్టర్ ఉమా భారతి సందర్శించారు. జాలల స్టోరజ్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఉమా భారతి మాట్లాడుతూ రానున్న మూడు రోజుల పాటు భారీ వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయని అందుకు రైతులు, ప్రజలు, వాహన చోదకులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రాజెక్టులో వరద ప్రవాహంపై అధికారులు ఎప్పటికి అప్పుడు పర్యవేక్షిస్తూ ఉండాలని ఆదేశించారు. సబ్ కలెక్టర్ వెంట తహసీల్దార్ హేమంత్, ఏఈ శ్రీవర్ధన్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

**కమలాపూర్ చెరువును పరిశీలించిన సబ్ కలెక్టర్...**

**మనూర్, ఆగస్టు 13, ప్రభాతవార్త:**
మండల పరిధిలోని కమలాపూర్ చెరువును బుధవారం సబ్ కలెక్టర్ ఉమా భారతి పరిశీలించారు. రానున్న మూడు రోజులు భారీగా వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరించినందున మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. కమలాపూర్ చెరువు పరిస్థితులను సబ్ కలెక్టర్ సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ విష్ణుసాగర్, సీనియర్ అసిస్టెంట్ ఖాజామియా తదితరులు ఉన్నారు.

## భారతీనగర్ డివిజన్‌లో సిసి రోడ్డుకు శ్రీకారం

**-భూమిపూజలు చేసిన ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ, కార్పొరేటర్ సింధూ**



సిసిరోడ్డు నిర్మాణానికి శ్రీకారం చుడుతున్న ఎమ్మెల్యే, కార్పొరేటర్‌లు

**రామచంద్రాపురం, ఆగస్టు 13, ప్రభాతవార్త:**
శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని భారతీనగర్ డివిజన్ పరిధిలోని ఓల్డ్ ఎంఐజి కాలనీలో 97లక్షల రూపాయల అంచనా వ్యయంతో నిర్మించే సిసి రోడ్డు నిర్మాణ పనులకు ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ, భారతీనగర్ కార్పొరేటర్ వెన్నవరం సింధూ ఆదర్శరెడ్డిలు భూమిపూజా కార్యక్రమాలు నిర్వహించి రోడ్డు నిర్మాణానికి బుధవారం శ్రీకారం చుట్టారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ రోడ్డును నాణ్యత ప్రమాణాలతో నిర్మిచండంతో పాటు స్లోప్స్‌ను సక్రమంగా పరిశీలించాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ప్రణాళిక బద్ధంగా డివిజన్‌లో అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయన్నారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ మహన్‌గౌడ్, నాగమణి, మాజీ సొసైటీ డైరెక్టర్లు నారాయణగౌడ్, సుబ్బారావు నీలకంఠ, నాయకులు భాస్కర్‌ముదిరాజ్, సంపత్‌గౌడ్, సురేందర్, చిన్న, శ్రీనివాస్, లక్ష్మి, సంగమ్మ, సీనియర్ సిటిజన్ ప్రెసిడెంట్ రాధాకృష్ణ, సుదర్శన్‌రెడ్డి, గిరి, నరేందర్ పాల్గొన్నారు.

## నల్లవాగు ప్రాజెక్టును పరిశీలించిన ఎమ్మెల్యే



నల్లవాగు ప్రాజెక్టును పరిశీలిస్తున్న ఎమ్మెల్యే సంజీవరెడ్డి

**సిర్గాపూర్, ఆగస్టు 13, ప్రభాతవార్త:**
మండల పరిధిలోని నల్లవాగు ప్రాజెక్టును బుధవారం ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి పరిశీలించారు. ప్రాజెక్టులోకి ఎంత మొత్తంలో నీరు చేరిందని ఎమ్మెల్యే అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యేతో పాటు మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ దారం శంకర్ సేట్, మాజీ ఎంపిటిసి సభ్యులు పండరిరెడ్డి, నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు శంకర్ ముదిరాజ్, శ్రీను పాటిల్, జ్ఞానేశ్వర్ పాటిల్, జైరాజ్, పురుషోత్తం, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## పార్క్‌లో అభివృద్ధి పనులను పరిశీలించిన కార్పొరేటర్



కొనసాగుతున్న అభివృద్ధి పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ పుష్ప

**రామచంద్రాపురం, ఆగస్టు 13, ప్రభాతవార్త:**
రామచంద్రాపురం డివిజన్ పరిధిలోని శ్రీనివాస్‌నగర్‌కాలనీ సండే మార్కెట్ వద్ద ఉన్న జలవిహార్ పార్క్‌లో 1కోటి రూపాయలతో కొనసాగుతున్న అభివృద్ధి పనులను బుధవారం కార్పొరేటర్, జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ సభ్యురాలు బూరుగడ్డ పుష్పనగేష్ పరిశీలించారు. పార్క్‌లో మిగిలి ఉన్న ప్రహరీగోడ, ఆర్చ్ సైన్‌బోర్డు, గాంధీవిగ్రహం చుట్టూ పాత్‌వే, స్టెప్స్, గ్రిల్స్ తదితర పనులకు ప్రతిపాదనలు తయారుచేయాలని అధికారులకు సూచించారు. 30 లక్షలతో ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్, ప్లే ఎక్విప్‌మెంట్ పరికరాలను పరిశీలించి త్వరలోనే పార్కును పెద్ద ఎత్తున హంగు ఆర్భాటంతో ప్రారంభిస్తామన్నారు. పార్క్‌లో ఎలక్ట్రికల్‌శాఖ ద్వారా లైటింగ్, యుబిడి ద్వారా గార్డెనింగ్ మంజూరు అయినా ఇంకా పనులు ప్రారంభం కాలేదని, త్వరగా సంబంధిత అధికారులతో సమావేశం అయి పనులను ప్రారంభించాలని కార్పొరేటర్ ఆదేశించారు. కార్యక్రమంలో ఆత్మ కమిటీ డైరెక్టర్ కావలి నగేష్, నాయకులు పీటర్, స్రామ్రాట్, రవి, నాగభూషణం, హన్మంతు, మల్లేష్, డిప్యూటీ కమిషనర్ సురేష్, ఎఎంజివాచ్ విజయ్‌మోహన్, ఎస్ఎస్ కేశవులు, జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ ఈఈ సురేష్, డిఈ దేవేందర్, ఎఈ దివ్య, విద్యుత్ ఎఈ లిఖిత తదితరులు పాల్గొన్నారు.

## అంతరిక్ష విజ్ఞానంతోనే ప్రపంచ అభివృద్ధి సాధ్యం

**-ఇస్రో శాస్త్రవేత్త హర్షవర్ధన్‌రెడ్డి**

**నారాయణఖేడ్, ఆగస్టు 13, ప్రభాతవార్త:**
ప్రపంచవిజ్ఞాన అభివృద్ధిలో భారతీయశాస్త్రవేత్తల కృషి ప్రశంసనీయమని దానిని ఆదర్శంగాతీసుకొని ప్రతివిద్యార్థి సైన్స్ అండ్‌టెక్నాలజీలో తమవంతు పాత్రనుపోషించాలని తిరువనంతపురం ఇస్రోశాస్త్రవేత్త హర్షవర్ధన్‌రెడ్డిఅన్నారు. బుధవారం జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాల నారాయణఖేడ్‌లో ఏర్పాటుచేసిన అంతరిక్ష పరిశోధన-విద్యార్థుల కర్తవ్యం అనే అంశంపై మన ప్రాంతానికి చెందిన మార్డి నివాసి ఎన్నం హర్షవర్ధన్‌రెడ్డి కేరళలోని తిరువనంతపురం ఇస్రో కేంద్రంలో పనిచేస్తున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు పాఠశాలస్థాయి నుండి విజ్ఞానంపట్ల అవగాహనపెంచుకొని నూతన ఆవిష్కరణలకు శ్రీకారం చుట్టాలన్నారు. ఇస్రోశాస్త్రవేత్తలు అనేకరకాలైనటువంటి ఆవిష్కరణలు చేశారన్నారు. ఈసందర్భంగా విద్యార్థులడిగిన అనేకప్రశ్నలకు తగిన సలహాలు సూచనలిస్తూ వారిని ప్రోత్సహించారు. కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జ్ హెచ్ఎం అశోక్‌గౌడ్, ఉపాధ్యాయులు రాజశేఖర్, వెంకట్రావు, రాజయ్య చంద్రశేఖర్, లక్ష్మణరావు, ధన్సింగ్, పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

# జెఎన్టీయులో ఘనంగా 14వ ఓరియంటేషన్ దినోత్సవం



ఓరియంటేషన్‌డేలో మాట్లాడుతున్న అదనపుకలెక్టర్ చంద్రశేఖర్, పాల్గొన్న విద్యార్థులు, పోషకులు

**చౌటకూరు, ఆగస్టు 13, ప్రభాతవార్త:**
సుల్తాన్‌పూర్‌లోని జెఎన్టీయులో బుధవారం నిర్వహించిన 14వ ఓరియంటేషన్ దినోత్సవాన్ని విద్యార్థులు ఆనందోత్సాహాలతో ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమానికి అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ బడుగు ముఖ్యఅతిథిగా హాజరై విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. సుల్తాన్‌పూర్ జెఎన్టీయుహెచ్‌లో విద్యను అందుకునేందుకు సీటు దొరకడం అదృష్టంగా భావిస్తూ క్రమశిక్షణతో ఉన్నతవిద్యను అందుకుని ఉన్నతులుగా ఎదగాలని విద్యార్థులకు సూచించారు. డాక్టర్ కె.విజయ్ కుమార్‌రెడ్డి మాట్లాడుతూ చిన్న చిన్న వాటిని కారణాలుగా చూపుతూ చదువుకోకుండా విద్యను తప్పుదోవ పట్టించుకోవద్దని హితవు పలికారు. తల్లిదండ్రులు విద్యార్థులపై నిఘా ఉంచాల్సిన అవసరం ఉందన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి.నరసింహ మాట్లాడుతూ రాష్ట్రంలోనే ఉత్తమ ఇంజనీరింగ్ కళాశాలగా పేరున్న మన కళాశాలలో సీటుదక్కడం సంతోషకరంగా భావిస్తూ క్రమశిక్షణతో విద్యను అందుకుని ఉన్నతశిఖరాలకు చేరుకోవాలని సూచించారు. ఈవిద్యాసంవత్సరంనుంచి ఆర్ 25రెగ్యులేషన్స్ ప్రకారం జెఎన్టీయు అన్ని కళాశాలలకు ఒకే సిలబస్ ఒకే పరీక్ష విధానం, ఒకే విధంగా ఉద్యోగ అవకాశాలు కల్పిస్తూ ప్లేస్‌మెంట్స్ జరుగుతాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో కళాశాల వైస్‌ప్రిన్సిపాల్ డాక్టర్ వై.రాఘవేంద్రరావు, విభాగ అధిపతులు డాక్టర్ ఎం.శైలజ, వి.రజనీష్, డాక్టర్ బి.సునీత పాల్గొన్నారు.

## సిఎంఆర్ఎఫ్ చెక్కులు అందచేసిన మాజీ ఎమ్మెల్యే

**సిర్గాపూర్, ఆగస్టు 13, ప్రభాతవార్త:**
మండల కేంద్రమైన సిర్గాపూర్ గ్రామానికి చెందిన నాగరాజుకు మెరుగైన వైద్యం అందుకునేందుకు బుధవారం మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి 19వేల5వందల రూపాయల సిఎంఆర్ఎఫ్ చెక్కును అందచేశారు. కార్య క్రమంలో మాజీ జెడ్పిటిసి సభ్యులు నరసింహారెడ్డి, గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు యాదవరావుపాటిల్, కిరణ్‌రావుపాటిల్, రమేష్, నర్సాగౌడ్, రాజా గౌడ్, ప్రశాంత్‌సాగర్, మహేందర్‌గౌడ్, టింకు పటేల్, దస్తగిరి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు టై బెల్టులు అందచేసిన దాతలు

**కంది, ఆగస్టు 13, ప్రభాతవార్త:**
మండల కేంద్రమైన కందిలోని లక్ష్మీనగర్ కాలనీలోని ఎంపిపిఎస్ పాఠశాలలో విద్యను ఆర్జిస్తున్న విద్యార్థులకు దాతలు కాశీనాథ్, వైఎం మోహన్‌రెడ్డిలు తమ వంతుగా టై బెల్టు, ఐడి కార్డులను బుధవారం అందచేశారు. విద్యార్థులు క్రమశిక్షణతో విద్యను అందుకుని ఉన్నతచదువులు అందుకోవాలని దాతలు కాశీనాథ్, మోహన్‌రెడ్డిలు విద్యార్థులకు సూచించారు.

## డ్రగ్స్‌రహిత సమాజాన్ని నిర్మించుకుందాం

**-బిహెచ్ఈఎల్ కళాశాల విద్యార్థులచే ప్రతిజ్ఞ**



విద్యార్థులతో ప్రతిజ్ఞచేయిస్తున్న దృశ్యం

**రామచంద్రాపురం, ఆగస్టు 13, ప్రభాతవార్త:**
బిహెచ్ఈఎల్ ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులచే డ్రగ్స్‌కు దూరంగా ఉంటామని, డగ్స్‌రహిత సమాజనిర్మాణానికి తమవంతు సహకారమందిస్తామని విద్యార్థులుప్రతిజ్ఞబూనారు. బుధవారం ప్రభుత్వ ఆదేశాలు, కమిషనర్ ఆఫ్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ మార్గదర్శకాలకు అనుగుణంగా మాదకద్రవ్యాల నివారణకు నిర్వహించిన సమావేశంలో అధ్యాపకులు, విద్యార్థులు సామూహికంగా ప్రతిజ్ఞచేశారు. ఈసందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ రవీందర్ మాట్లాడుతూ యువతే దేశానికి వెన్నెముక అని, యువత సన్మార్గంలో పయనిస్తే సమాజం ప్రశాంతంగా అభివృద్ధిలో పయనిస్తుందన్నారు. అక్రమ సంపాదనకోసం కొందరు అక్రమార్కులు అక్రమంగా వ్యాపారాలు చేస్తున్నారని మండిపడ్డారు. అక్రమవ్యాపారాలుచేసే వారిపై కఠినచర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. యువత క్రీడల్లో, సాంస్కృతిక కార్యక్రమాల్లో రాణించి మంచి భవిష్యత్తును తయారు చేసుకోవాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకాశీఅన్నపూర్ణ ఆలయంలో ప్రత్యేకపూజలు



స్వామిని దర్శించుకుంటున్న భక్తులు

**చౌటకూరు, ఆగస్టు 13, ప్రభాతవార్త:**
మండలకేంద్రమైన చౌటకూరులోని శ్రీకాశీఅన్నపూర్ణ ఆలయంలో శ్రావణమాసాన్ని పురస్కరించుకుని బుధవారం భక్తులు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయానికి గ్రామస్థులతోపాటు పరిసర గ్రామాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో చేరుకుని పంచామృతంతో అభిషేకం నిర్వహించి రంగు రంగుపూలతో స్వామివారిని అలంకరించి ప్రత్యేకపూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయానికి చేరుకున్న భక్తులకు ఆలయ అర్చకులు తీర్థ ప్రసాదాలు అందచేశారు.

## విద్యార్థులు ఉన్నతస్థాయికి ఎదగాలి

**-వ్యవసాయ మార్కెట్‌కమిటీ చైర్మన్ మంతూర్ సుధాకర్‌రెడ్డి**

**మునిపల్లి, ఆగస్టు 13, ప్రభాతవార్త:**
ప్రభుత్వపాఠశాలలో చదువుతున్న విద్యార్థులు మంచి ఫలితాలు సాధించి ఉన్నతస్థాయికి ఎదగాలని మార్కెట్‌కమిటీ చైర్మన్ మంతూర్ సుధాకర్‌రెడ్డి అన్నారు. బుధవారం మునిపల్లి ప్రాథమిక పాఠశాల, హరిజనవాడ ప్రాథమిక పాఠశాలల విద్యార్థులందరికీ తనస్వంతఖర్చుతో స్పోర్ట్స్ యూనిఫామ్, బూట్లు పంపిణీచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లోనే అన్నివసతులతో కూడిన మెరుగైన విద్య లభిస్తుందని, ప్రాథమికస్థాయిలో చదువులకోసం పిల్లలని ప్రయివేటుకి పంపకుండా అన్ని అర్హతలుగల ఉపాధ్యాయులతో బోధన జరుగుతున్న ప్రభుత్వ బడులకి పిల్లలని పంపాలని సూచించారు. విద్యాశాఖ రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యవేక్షణలో ఉండడంతో, రాష్ట్రంలో ఉన్న అన్ని ప్రభుత్వ బడులకి ఉచిత విద్యుత్తుతో పాటు అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా ప్రభుత్వ బడులకి కార్పొరేట్ స్థాయిలో అన్ని వసతులు కల్పిస్తున్నారని, పిల్లలచదువులకోసం తల్లిదండ్రులు ఆర్థికభారంతో చితికిపోవద్దన్నారు. వైద్య ఆరోగ్యశాఖ మంత్రివర్యులు దామోదర రాజనర్సింహ ప్రోత్సాహంతో స్థానిక ప్రాథమిక పాఠశాల విద్యార్థులకి ప్రయివేటు విద్యార్థులమాదిరి స్పోర్ట్స్‌యూనిఫామ్, షూ అందిస్తున్నామన్నారు. ప్రస్తుతం శిథిలావస్థలో ఉన్న పాఠశాల భవనం స్థానంలో దామోదర నర్సింహ సహకారంతో త్వరలోనే నాలుగున్నర కోట్ల రూపాయలతో అన్ని హంగులతో కూడిన నూతన పాఠశాల భవనాన్ని కూడా నిర్మించేందుకు ప్రయత్నిస్తున్నట్లు తెలిపారు. పాఠశాలకి సంబందించిన ఏసమస్య ఉన్నా తనదృష్టికి తీసుకురావాలన్నారు. మండల విద్యాధికారి భీమ్‌సింగ్ మాట్లాడుతూ పాఠశాల విద్యార్థులకి స్పోర్ట్స్ యూనిఫామ్, షూ అందించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు అశోక్‌కుమార్, మండల విద్యాధికారి భీమ్‌సింగ్, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు మాధవి, నాగభూషణం, నాయకులు బాలాజీ, నర్సింలు, వినయ్‌కుమార్, నవీన్, ప్రశాంత్, భీమన్న, కేదరనాథ్, ప్రభాకర్, ప్రభుదాస్, నరేష్, మహేష్, విట్ఠల్‌రెడ్డి, ఎల్లగౌడ్, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ రాములమ్మ పాఠశాల ఉపాధ్యాయులు మధురిమ, కవిత, అరుణకుమారి, చంద్రమౌళి, బుష్రా, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కంది ఐఐటిలో నషా ముక్త్ భారత్ అభియాన్

**కంది, ఆగస్టు 13, ప్రభాతవార్త:**
మహిళా శిశు వికలాంగుల, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కంది ఐఐటిలో బుధవారం నషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా న్యాయసేవాధికారసంస్థ కార్యదర్శి, న్యాయమూర్తి సౌజన్య మాట్లాడుతూ ఎన్‌డిపిఎస్ చట్టాలపై అవగాహన కల్పించారు. మాదక ద్రవ్యాల సరఫరా ముఠాలు విద్యార్థులను లక్ష్యంగాచేసుకుని మాదకద్రవ్యాలకు అలవాటుపడేలా ప్రేరేపిస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. అదనపు కలెక్టర్ బి.చంద్రశేఖర్ మాట్లాడుతూ ఆయాశాఖల సమన్వయంతో జిల్లా కలెక్టర్ సూచనల మేరకు జిల్లాలో మాదకద్రవ్యాల దుర్వినియోగంపై కఠినచర్యలు తీసుకుంటున్నామన్నారు. జిల్లా సంక్షేమ అధికారి కె.లలితాకుమారి మాట్లాడుతూ విద్యార్థులు, యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలన్నారు. మాదకద్రవ్యాలను సేవించినా, రవాణా చేసినా, అమ్మినా నషా ముక్త భారత్ అభియాన్ హెల్ప్‌లైన్ నంబర్ 14446ను ఫోన్‌ద్వారా సమాచారం అందించాలన్నారు. ఈసందర్భంగా మాదకద్రవ్యాలదుర్వినియోగంపై జిల్లా అధికారులు పోస్టర్‌ను ఆవిష్కరించి విద్యార్థులచే ప్రతిజ్ఞచేయించారు.

## సంగారెడ్డిలో బిజెపి తిరంగా యాత్ర

**సంగారెడ్డి టౌన్ ఆగస్టు 13, ప్రభాతవార్త:**
భారత ప్రధానమంత్రి పిలుపు మేరకు బిజెపి సంగారెడ్డి పట్టణశాఖ అధ్యక్షులు దోమల విజయకుమార్ ఆధ్వర్యంలో తిరంగాయాత్రలో భాగంగా పట్టణంలోని జిల్లాకోర్టు వద్ద ఉన్న సర్దార్ వల్లభాయ్‌పటేల్ విగ్రహాన్ని పరిశుభ్రంచేసి పూలమాలలువేసి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యదర్శి మందుల నాగరాజు, కసిని వాసు, ద్వారకా రవి, శివంగుల నాగరాజు, ద్వారక శివ, అజయ్, రవీందర్, లింగమూర్తి, గోవింద్, బాబాచారి, కులకర్ణి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.